WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్యక్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
సోమవారం 09 సెప్టెంబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం



# 9 ఏళ్లగా నిలిచిన పనులను 9 నెలల్లో పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది

గత పాలనాలో పిల్లలర్లకె పరిమితమైన కాళోజి నిర్మాణం

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే నలభై ఐదు కోట్లు కేటాయింపు

గత ప్రభుత్వ హాయంలో పనులన్నీ పేపర్లకే పరిమితం

కేంద్ర మంత్రుల పర్యటన దృష్ట్యా ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన వాయిదా

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ, సెప్టెంబర్8(ప్రజా జ్యోతి):**

కమిషన్ల కోసం అభివృద్ధికి ఆటంకంగా నిలిచి, కబ్జాలు చేస్తూ మహానగరాన్ని భ్రష్టు పట్టించి అన్ని తానై చేసి నేడు చిలకపలుకులు పలికే మాజీ ఎమ్మెల్యేకీ మహానటుడు అవార్డు ఇవ్వాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం గత పాలకుల చేతుల్లో కమిషన్ల కకృతి కోసం జాప్యం చేసి తొమ్మిది ఏళ్లు గడిపారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8 నెలలలోపు ప్రారంభానికి సిద్ధం చేశామని అన్నారు. 85 కోట్ల నిధులు కేటాయిస్తూ గత ప్రభుత్వం చెప్పినప్పటికీ కేవలం 10 కోట్ల నిధులు అందించి పనుల నిర్మాణానికి జాప్యంగా నిలిచారు. నిర్మాణంలో దీన స్థితిలో ఉన్న కాళోజి కళక్షేత్రానికి నేడు పునర్ వైభవం తీసుకువచ్చామంటే ఇది కేవలం మా కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రుల యొక్క సహకారంతోనేనని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలలు పార్లమెంటు ఎన్నికల్లో గడిచిపోయినప్పటికీ మిగిలిన సమయంలోనే యుద్ధ ప్రాతిపదికన పనులను వేగవంతం చేశామని రోజువారీగా 380 మంది కూలీలు నిత్యం పనులలో పాల్గొన్నారు. నిర్మాణ పర్యవేక్షణ పట్ల రాష్ట్ర మంత్రులు,నగర మేయర్,కూడా చైర్మన్, జిల్లా కలెక్టర్, కమిషనర్ తమందరం ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు చేశామని అన్నారు.నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం పట్ల పక్క నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు కనబడుతుంది. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోజూ నయీమ్ నగర్ బ్రిడ్జి మీదనుంచి వెళ్లిన మీకు ఏ రోజైనా ఇది నిర్మాణం చేపట్టాలని కనిపించలేదా. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం కవులను కళాకారులను గౌరవించుకోవాలని కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులను వేగవంతం చేశామని అన్నారు. - మిగతా3లో

# పిడియస్ బియ్యం భారీ నిల్వలు గుర్తింపు

అక్రమ నిల్వలపై పోలీసుల రైడ్

మండలంలో ఆగని అక్రమ పి డి యస్ దందా





**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం లోని కొత్తపల్లి ఏరియా లో రెండు ఇండ్లలో అక్రమంగా పి డి యస్ బియ్యం నిల్వ చేసి ఉంచారనే సమాచారం తో ఇండ్లలో తనిఖీ చేయగా తూర్పాటి శంకర్ ఇంట్లో సుమారు రూ. 4,86,330 విలువ గల 124.70 క్వింటాల్లు బియ్యం స్వాధీనం చేస్కొగా అదే గ్రామం లో
పస్తాం సారయ్య, ఇంట్లో సుమారు రూ. 1,84,860/- విలువ గల 47.40 క్వింటాల్లు బియ్యం దొరకాయని ఎస్సై తెలిపారు.రెవెన్యూ అధికారుల మరియు పంచుల సమక్షంలో పంచానామా నిర్వహించి బియ్యం సీజ్ చేయడం జరిగిందినీ ఎస్సై తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం తెల్ల రేషన్ కార్డు దారులకి సరఫరా చేస్తున్న బియ్యాన్ని ఇతర రాష్ట్రలకు తరలిస్తూ అక్రమ దందాకు పాల్పడుతున్న ఇద్దరి పైన ఘనపురం పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు

## - ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కమిటీ

పర్వతగిరి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని మండలంలోని ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం ప్రైవేట్ పాఠశాలలను నడుపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. తల్లిదండ్రుల దగ్గర నుండి ముక్కుపిండి ఫీజులను వసూలు చేస్తున్న పరిస్థితి కనబడుతున్న విద్యార్థులు ఫీజులు కట్టనిచో విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నటువంటి పరిస్థితి ఉన్నది అన్నారు. మండలంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు వానోస్తే వలవల గాలోస్తే గలగల అన్న చందంగా నిబంధనలను అతిక్రమించి రేకుల షెడ్డులలో నడుపుతున్నారు. వరుసగా కురుస్తున్న వర్షానికి ఎక్కడికక్కడ నీరు నిలిచిన గోడలు తడిచిన రేకులకు విద్యుత్ షాక్ కొట్టిన, అయినా సరే మేము పాఠశాలలు నడుపుతామన్న రీతిగా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తు ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్నారు. ఫైర్ సేఫ్టీ లేకుండా విద్యార్థులకు సరిపడా బాత్రూంలు లేకుండా ఆట స్థలం లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులు మోసం చేస్తూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలు నడుపుతున్నారు. బీఈడీ అర్హత లేనటువంటి ఇంటర్మీడియట్ వాళ్లను ఫ్యాకల్టీగా పెట్టి నడుపుతున్నటువంటి పరిస్థితి ఉన్నది. ఇదంతా చూస్తూ కూడా నిమ్మకు నీరెత్తన్నట్టుగా ఎంఈఓ, డీఈవోలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు కుమ్మక్కై వారి పైన చర్యలు తీసుకోనటువంటి వైనం. ఇప్పటికైనా అధికారులు మేల్కొని తక్షణమే ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ గర్ల్స్ కన్వీనర్ శ్రీజ, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, అక్షయ్, అభిషేక్, ఈశ్వర్, హరీష్, కౌశిక్, సిద్ధార్థ అభినయ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎలక్ట్రీషియన్లు ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాలి

ఏటూరు నాగారం సెప్టెంబర్ 8, (ప్రజా జ్యో తి):తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ ఏటూర్ నాగారం మండల కమిటీ ములుగు జిల్లా ఆధ్వర్యంలో ఏటూరు నాగా రంలో ఇంటర్నేషనల్ కా పర్ అసోసియేషన్ కేకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇళ్ళ వైరింగ్ లో మేలైన పద్ధతులు అనే అంశంపై ఎల క్ట్రికల్ టెక్నికల్ సెమినార్ మీ టింగ్ జరిగినది ఇందులో 200 మంది ఎలక్ట్రిషన్ మరియు వైండర్స్ పాల్గొనడం జరిగింది ముఖ్య అతిథులుగా కే కృష్ణారెడ్డి కేకేఆర్ ఫౌండేషన్ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షుడు సామ కొండల్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్నో జు రాజేశ్వరరావు రాష్ట్ర కోశాధికారి బాలస్వామి ములుగు జిల్లా ఇం చార్జ్ గుండ్లపల్లి సత్యనారాయణ సామ మల్లారెడ్డి శ్రీనివాస్ మల్యాల ప్రవీణ్ ఎలక్ట్రిషన్లు తదితరులు పాల్గొనడం జరిగి



## గణనాధుల మండపాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకుల బృందం.

రాయపర్తి మండలం సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి.:స్థానిక ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం కేంద్రంలోగణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని వినాయకుని మండపాలల్లో వివిధ రూపాల్లో కొలువుదిరిన గణనాధులను సందర్శించి, ఉత్సావ కమిటీ యూత్ సభ్యులకు చందాలు విరాళాలు అందజేసినగ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ ప్రధాన కార్యదర్శి సోడపు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు ఎండి మహముద్ మండల సీనియర్ నాయకులు గారే బిక్షపతి, మండల యూత్ నాయకులు పీరని



ప్రవీణ్, ఉబ్బనీ నవీన్,ఎండి ఫెరోజ్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ఆలయ ఛైర్మన్ కృష్ణమాచార్యను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.




రాయపర్తి మండలం సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి.:గత కొద్దీ రోజాల నుండి స్వల్ప ఆనారోగ్యంతో భాధపడుతూ హైదరాబాదులోని య శోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పాలకుర్తి సోమనాథ ఆ లయ చైర్మన్ కృష్ణమాచార్యులు ను ఆదివారం పరామర్శించి మె రుగైన వైద్యం అందించాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి , ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి.ఎమ్మెల్యే వెంట రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఎసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మండల నాయకులు ఊళ్ళేంగుల నర్సయ్య, కందుకూరి కృష్ణ, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన గ్రామాలకు ఆర్థిక సహాయం అందించాలి.




రాయపర్తి మండలం సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి.:రాయపర్తి మండలం బాలు నాయక్ తండా, జయరాం తండా,వెంకటేశ్వర పల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆదివారం హైదరాబాద్, బంజారాహిల్స్ లోని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డినీ,వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి,అకాల వర్షానికి, గ్రామాలలో జరిగిన నష్టాన్ని వివరించి,వినతిపత్రం అందజేయగా, అందుకు సానుకూలంగా స్పందించడం జరిగింధి. వర్షాల కారణంగా నష్టపోయిన ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలోరాయపర్తి మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, భూక్య రాజన్న, వీ విజయ్ కుమార్, టి సంతోష్ టి బొంద్యాల, దేదావత్ కిషన్ నాయక్ పాల్గొన్నారు. ంది


## టిపిసిసి ప్రెసిడెంట్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన బండి సుధాకర్ గౌడ్



వర్ధన్నపేట సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి): టీపీసీసీ ప్రెసిడెంట్ బొజమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలసిన టీపీసీసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ టిపిసిసి ప్రెసిడెంట్ కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియ జేశారు.

## బంగారు,వెండి ఆభరణాలు అపహరించిన గుర్తు తెలియని వ్యక్తిలు





**- సుమారు రెండు లక్షల 50 వేల విలువగల ఆభరణాలు**

**- పర్వతగిరి పోలీస్ స్టేషన్లో బాధితుల ఫిర్యాదు**

పర్వతగిరి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి): పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామం నాంపెల్లి లలిత భర్త నాంపెల్లి అనిల్ రాజు ల సమీప బంధువులు స్వర్గస్తులయినారు. అంత్యక్రియలకు( దహన) కార్యక్రమానికి మధ్యాహ్నం 2 గంటలకు ఇంటి వద్ద నుండి వెళ్ళి తిరిగి 5 గంటలకు ఇంటికి వచ్చాము. ఇంటి లోపలికి వెళ్ళి చూడగా ఇంట్లోని బీరువా బద్దలుగొట్టి ఉంది. అందులో ఉన్న బంగారు, వెండి వస్తువులు కూడా కనిపించలేదు. అందులో కనిపించకుండా పోయిన వస్తువులు బంగారివి. 12.5 గ్రాముల నల్లపూసల గొలుసు, కళాగల చెవి కమ్మలు, చెవి మీది పుల్లలు, పక్కపుల్లలు, 2.5 గ్రాముల రెండు ముక్కు పుడకలు, 48 గ్రాముల వంక ఉంగరము, మాటీలు, 2 చెవి మాటీలు, వెండి వస్తువులు 600 గ్రాముల కాళ్ళ కడియాలు, 250 గ్రాముల కాళ్ళ పట్టగొలుసులు, కాళ్ళ మీట్టెలు, 30 గ్రాముల చంద్ర హారం, 60 గ్రాముల రెండు చేతి బ్రాస్లెటులు, అపహరించారు. వాటి విలువ సుమారు 2.50,000 ల రూపాయలు ఉండు ను. ఇంటివద్ద లేని సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇంటి లోప ల తిరుగుతున్నాడని తెలిసింది. ఇంట్లోకి వెళ్ళిన వ్యక్తి వైట్ షట్ వేసుకొని పొడవుగా తెల్లగా ఉన్నిడని తెలిపారు. మేము లేని సమ యంలో మా ఇంట్లోకి ప్రవేశించి బీరువా పసులగొట్టి పై వస్తువులు దొంగతనం చేసిన వారిని గుర్తించి నాకు న్యాయం చేయగలరని పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల వేముల మహేందర్ గౌడ్ హర్షం



మొగుళ్లపల్లి సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి :టీపీసీసీ అధ్యక్షులుగా బొ మ్మ మహేష్ కుమార్ గౌడ్ నియా మకం పట్ల గౌడ జేఏసీ రాష్ట్ర కా ర్యదర్శి వేముల మహేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయ కుడిగా, వివాదరహితుడిగా పేరు న్న మహేష్ కుమార్ గౌడ్ నియా మకం హర్షనీయమన్నారు. గౌడ సామాజిక వర్గం నుంచి ఒక జాతీయ పార్టీకి టీపీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం శు భపరిణామమన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నియామకంతో బడుగు, బలహీన వర్గాల ప్రజానీకానికి న్యాయం చేకూరుతుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేసి..రాష్ట్రంలో కులగణన చేపట్టి..బీసీలకు 42 శాతం కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేలా మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ కోరారు.

# శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి





ఏటూరు నాగారం, సెప్టెంబర్ 8, (ప్రజా జ్యోతి) : జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా మహాసభలు ఏటూరునాగారం లోని గిరిజన బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో జరిగాయి. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన మేడారం, తాడ్వాయి అడవుల మహా ప్రళయం గురించి ప్రధాన వక్త గా విచ్చేసిన రిటైర్డ్ %ణఖీూ% కె. పురుషోత్తం గారు విద్యార్థులకు శాస్త్రీయంగా అవగాహన కల్పించారు. తదనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు, జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా డా.కలకొట్ల నరేష్ రెడ్డి,డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షులుగా కొయ్యడ మల్లయ్య , ఉపాధ్యక్షులుగా జనగాం బాబురావు,ప్రధాన కార్యదర్శిగా గడ్డి శ్రీనివాస్, అనుబంధ విభాగాలైన ఆరోగ్యం విభాగం :మునిగాలా రాకేష్,సామాజిక న్యాయ విభాగం :కె . నరేష్,మహిళా సమతా విభాగం :యమున,చెకుముకి కన్వీనర్ : పి. నాగరాజు,మీడియా ఇంచార్జ్ :గంపల. శివ లను ఎన్నికల పరిశీలకులు కె.బి.ధర్మ ప్రకాష్ గారి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు , కొయ్యడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ ఎన్నికల అనంతరం మాట్లాడుతూ వారి ఎన్నిక పట్ల హోర్షం వ్యక్తం చేస్తూ ప్రజలలో శాస్త్రియ దృక్పథం పెంచి మూఢ నమ్మకాల పట్ల అవగాహనా కల్పిస్తామని అలాగే రాష్ట్ర కమిటీకి,సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్, జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఐ. నాగేశ్వర్ రావ్, రేలా విజయ్, వివిధ సంఘాల నాయకులు పోదేం సమ్మయ్య వాసుదేవ రెడ్డి, నర్సింహ, శివ, కిరణ్ ఇంతియాజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే.. "క్రీడాకారులకు సముచిత గౌరవం"

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్**

**-దీప్తి జీవాంజికి గ్రూప్-2 ఉద్యోగం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**



గీసుగొండ,సెప్టెంబర్ 08(ప్రజా జ్యో తి):పారిస్ పారాఒలింపిక్స్ లో కాం స్యం గెలుచుకున్న వర్ధన్నపేట ని యో జకవర్గం పర్వతగిరి మండ లం కల్లెడ గ్రామానికి చెందిన నిరుపేద క్రీడా కారిణి అథ్లెటిక్ దీప్తి జీవాంజికి గ్రూప్ -2 ఉద్యోగం కల్పించిన సీఎం రేవం త్ రెడ్డికి గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడాకారులకు సముచిత గౌరవం,ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.నిరుపేద కుటుం బానికి చెందిన దీప్తికి కోటి రూపాయల నజరా నాతో పాటు గ్రూపు -2ఉ ద్యోగం కల్పిస్తూ,వరంగల్ జిల్లాలో 500 గజా ల స్థలాన్ని అందించిన సీఎం రేవంత్ రెడ్డికి గీసుగొండ ప్రజల పక్షా న,గీసుగొండ క్రీడాకారుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు

## ఉత్కంఠ పోరులో నూతన అధ్యక్షునిగా నియమితులైన జిల్లా శ్రీనివాస్



పర్వతగిరి, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యో తి):పర్వతగిరి మండల కేంద్రం అంబే ద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా జిల్లా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. దాదాపు రెండు సంవత్సరాలుగా వాయిదా పడు తూ వచ్చిన యువజన సంఘం ఎన్ని క లు బరిలో నిలిచినటువంటి బొట్ల సుధా కర్,జిల్లా శ్రీనివాస్ మధ్య ఉత్కంఠ భరి తంగా జరిగాయి. పర్వతగిరి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన యువజన సంఘం ఎన్నికల్లో బొట్ల సుధాకర్ పై 21 ఓట్ల మెజారిటీతో జిల్లా శ్రీనివాస్ గెలిచారు. ఉదయం 9 గంటలకు నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఇద్దరి మధ్య నువ్వు నేనా అనే విధంగా జరిగిన ఉత్కంఠ భరితంగా పోరుకు ఎట్టకేలకు తెరపడింది. మొత్తం 141 ఓట్లు ఉండగా జిల్లా శ్రీనివాస్ కు 77 ఓట్లు పోలు కాగా, బొట్ల సుధాకర్ కు 56 ఓట్లు పోలైనట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ చింతపట్ల సురేందర్రావు, ఎలక్షన్ ఆఫీసర్లు మహంకాళి రామస్వామి, కత్తి భాస్కర్, సింగారపు రమేష్ ఫలితాలను వెల్లడించారు. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థి జిల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శివాలయంలో ఘనంగా అన్నప్రసాద వితరణ



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :గ్రేటర్ వరంగల్ 42 డివిజన్ రంగశాయిపేటలోని మేర వాడ శ్రీ భవాని శంకర దేవాలయం (శివాలయం)లో భవానీ యూత్ ఆ ధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవా లను ఘనంగా నిర్వహిస్తున్నారు. అం దులో భాగంగా ఆదివారం అన్న ప్ర సాద వితరణ ఘనంగా నిర్వహిం చారు. సుమారు 800 మంది భక్తు లు అన్న ప్రసాద వితరణలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, కొల్లూరి యోగా నంద్, కేడల పద్మ జనార్దన్, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీపాద మనోహర్, హరిప్రసాద్, బేల శ్యాంసుందర్, క్రాంతి సుందర్, పోడిశెట్టి నరసింహ ప్రసాద్, రాగి శ్రీకాంత్, చిట్ల రాజేష్, శ్యామలత, సుజాత, స్వప్న మరి యు రంగశాయిపేట యూత్ ఫోర్స్(ఆర్ వై ఎఫ్) సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వికసితభారత్ లక్ష్యంగా మోడీ సుపరిపాలన.

తొర్రూరు, సెప్టెంబర్ 8 ( ప్రజా జ్యోతి ) : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూరు అర్బన్, రూరల్ మండలాల సభ్యత్వ నమోదు ఆదివారం తొర్రూరు పట్టణంలో స్థానిక తిరుమల గార్డెన్స్ లో నిర్వహించారు.ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శనం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ ప్రతీ ఆరేళ్ళకోసారి సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపడుతుందని,18కోట్ల మంది సభ్యులతో బీజేపీ ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించింది అని తెలిపారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీజేపి శ్రేణులు పల్లె పల్లెకు,గ్రామ గ్రామానికి, ఇంటింటికి తిరిగి ప్రతీ ఒక్కరితో సభ్యత్వ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ఉపయోగపడే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ప్రదాని నరేంద్ర మోడీ అనునిత్యం పేదల సంక్షేమం కోసం క్రృషి చేస్తున్నారు అని,భారత్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ విశ్వ గురువు స్థానంలో నిలిపి ఉంచే విధంగా అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారు అని, వికసిత భారత్ లక్ష్యం గా నరేంద్ర మోడీ సుపరిపాలన కొనసాగుతోంది అని,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జనగాం జిల్లా



అధ్యక్షుడు ఆరుట్ల ధశమంత్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాం మోహన్ రెడ్డి,నాగపురి రాజమౌళి, రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు,బూత్ కమిటీ అధ్యక్షులు పాకనాటి దామోదర్ రెడ్డి,కొణతం శ్రీనివాస్,దుబ్బ రాజశేఖర్, శివరాజ్,పూసాల శ్రీమాన్,దొంగరి మహేందర్,రంగు రాములు, కొలుపుల శంకర్, పల్లె కుమార్, బొచ్చు సురేష్,అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్,రచ్చ కుమార్,పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్,రాజ్ కుమార్,గట్టు రాంబాబు, విష్ణు,భరత్, నవీన్, గంధం రాజు, ఉపేందర్, సంతోష్,శివ, శ్రీనాథ్, సందీప్,యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు



నర్సంపేట/ప్రజాజ్యోతి :నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట మున్సిపాలిటీ 10 వార్డులో గల పోచమ్మ ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రెండవ రోజు ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పోచమ్మ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలోవిగ్రహ దాత నాగిశెట్టి పద్మా ప్రసాద్ నర్సంపేట నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని చెప్పి కోరుకుంటూ వేద పండితులు నిశాంత్ శర్మ ఘనంగా పూజలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వార్డు లోని ప్రజలు మహిళలు యూత్ పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ విఘ్నేశ్వరుని యొక్క ఆశీస్సులు అందరికీ ఉండాలని చెప్పి కోరుకోవడం జరిగినది.

## వినాయక మండపాలకు ఉచిత విద్యుత్..
### -గీసుగొండ ఏఈ సంపత్ రెడ్డి



గీసుగొండ,సెప్టెంబర్08(ప్రజాజ్యోతి):తెలంగాణ ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ ప్రకటించిన నేపథ్యంలో నిర్వాహకులు అన్ లైన్ లో చేసుకున్న ధరఖాస్తుల ఆధారంగా విద్యుత్ అధికారులు నేరుగా మండపాల వద్దనే వివరాలు నమోదు చేసుకొని అక్కడే అనుమతులు ఇస్తున్నట్లు గీసుకొండ ఏఈ సంపత్ రెడ్డి తెలిపారు.మండలములోని మచ్చాపూర్ గ్రామములో యాదవ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వివరాలు నమోదు చేసుకొని ఉచిత విద్యుత్ కు అనుమతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమములో కమిటీ సభ్యులు మర్రి ప్రభాకర్,గుండెబోయిన కుమారస్వామి,వేల్పుల సురేష్,కుంట యుగెందర్,యాకయ్య,రమేష్,చేరాలు,దినేష్,శశాంక్,జయంత్,నిరంజన్, శ్యాం,కార్తీక్,వరుణ్ సందేశ్,తదితరులు పాల్గొన్నారు

## విశ్రాంత నిట్ ప్రొఫెసర్ కి 'అనంతయానం' బహుకరణ

కొత్తగూడ సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి) :ఆదివారం రోజు మహబూబాబాద్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభకు వరంగల్ నిట్ ప్రొఫెసర్, జె జె వి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివాసీల సమస్యలు సవాళ్లుగా, వారి సంస్కృతి సంప్రదాయాలు శాస్త్రీయతకు దగ్గరగా ఉండటాన్ని విశ్లేషస్తూ రచయిత కొత్తగూడ మండలానికి చెందిన గుమ్మడి లక్ష్మీనారాయణ రాసిన అనంతయానం పుస్తకాన్ని ఈ సందర్భంగా రాష్ట్ర జన విజ్ఞాన వేదిక కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మా రెడ్డి కి బాహూకరించారు. రచయిత లక్ష్మీనారాయణను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వనప్రేమి పుల్సం సాంబయ్య, గట్టు వేణు, జోగ సంపత్, చాపల సంపత్ పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి.:ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నానుడిని నిజం చేసిన చిన్న నాటి స్నేహితులు.రాయపర్తి మండలం కొండూరు గ్రామం లో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన సీనపెల్లి రమేష్ ఇటీవల అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందాడు. ఆదివారం అతని చిన్న నాటి తోటి మిత్రులు వాళ్ళకి తోచినంత వారు తలాకొంత నగదును రమేష్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్నిచెప్పి ఆర్థిక సహాయం మృతుడి భార్య కి అందించడం జరిగింది. మృతుడికి భార్యతో పాటు కుమారుడు కూతురు ఉన్నారు. ఈ కార్యక్రమం లో తోటి పదవతరగతి పూర్వ స్నేహితులు రేవతి, శిరీష ,స్వర్ణ,ప్రసా ద్,జబ్బా ర్, బాబు,విజేందర్,శ్రీరాములు,శ్రీను, దర్గస్వామి , వేణు, శోభన్ బాబు, మహబూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత నిట్ ప్రొఫెసర్ కి 'అనంతయానం' బహుకరణ



కొత్తగూడ సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి) : ఆదివారం రోజు మహ బూబాబాద్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాల యంలో జరిగిన జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభకు వరంగల్ నిట్ ప్రొఫెసర్, జె జె వి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆదివాసీల సమస్యలు సవాళ్లుగా, వారి సంస్కృతి సంప్రదాయాలు శాస్త్రీయతకు దగ్గరగా ఉండటాన్ని విశ్లేషస్తూ రచయిత కొత్తగూడ మండలానికి చెందిన గుమ్మడి లక్ష్మీ నారాయణ రాసిన అనంతయానం పుస్తకాన్ని ఈ సందర్భంగా రాష్ట్ర జన విజ్ఞాన వేదిక కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మా రెడ్డి కి బాహూక రించా రు. రచయిత లక్ష్మీనారాయణను ఆయన అభినందించారు.ఈకర్యక్రమంలోవనప్రేమి పుల్సంసాంబయ్య,గట్టువేణు,జోగసంప త్,చాపలసంపత్పాల్గొ న్నా రు.

## మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి రూ.1లక్ష చెక్కు అందజేత



నర్సంపేట/ప్రజాజ్యోతి: ఖానాపురం మండలానికి చెందిన మనేపల్లి శివ అనే జర్నలిస్టు గతంలో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆర్థిక సహకారం అందించారు. ఆదివారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న ప్రజా పాల నలో జర్నలిస్టుల సంక్షేమం కార్యక్రమంలో మృతి చెందిన పలువురు జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ఇందులో భాగంగా మానేపల్లి శివ భార్య లతకు రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా రూ.1లక్ష చెక్కును అందజే శారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభుడు కోదాటి గోపాల కృష్ణ, ఐజేయు నాయకులు శీలం రమేష్, తోట సుధాకర్ తదితరులున్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు..

### -శుభాకాంక్షలుతెలిపినసంగెంమండల నాయకులు&కార్యకర్తలు



సంగెం,సెప్టెంబర్08(ప్రజాజ్యోతి):పరకాల బీఆరెస్ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు సంగెం మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.హన్మకొండలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ధర్మారెడ్డిని కలిసి పుష్పగుచ్చాలు అంద చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్ చేసి వేడుకలు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## 938 రూపాయలకే కరెంటు మీటర్

గంగారం సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి) :గంగారం మండలాలలోని కరెంటు మీటర్లు లేని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ ఒక అవకాశాన్ని కల్పిస్తుంది. మీయొక్క గ్రామానికి సంబంధించిన లైన్ ఇన్స్పెక్టర్ లేదా లైన్మెన్ లేదా అసిస్టెంట్ లైన్మెన్ మీ యొక్క గ్రామానికి వస్తారు. వారికి మీటరు లేని ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను రసీదు, ఆధార్ కార్డు మరియు అలాగే 938.00 రూపాయలు చెల్లిస్తే మీకు విద్యుత్ మీటర్ అమర్చడం జరుగుతుంది ఈ రుసుము చెల్లించి రసీదు పొంది ఇట్టి అవకాశాన్ని కరెంటు మీటర్ లేని ప్రతి కుటుంబ వినియోగించుకోగలరని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు

## గణేష్ మండప నిర్వాహకులకు విద్యుత్ శాఖ వారి విజ్ఞప్తి




పర్వతగిరి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి): పర్వతగిరి మండల ప్రజలకు వినాయక చవితి పండుగ సందర్భముగా డి ఈ చంద్రమోలి మాట్లాడుతూ ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా, భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి అని సూచించారు. పండుగ ఉత్సవాలు 11 రోజుల పాటు నిర్వహిస్తారు. మండపాలకు ప్రజలు, భక్తులు, మండప నిర్వాహకులు మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలని అన్నారు. మండపాలకు విద్యుత్ సరఫరా కనెక్షన్ కోసం ,ఐఎస్ఐ మార్కు ఉన్న ప్రామాణిక విద్యుత్ వైర్లను మాత్రమే వాడాలి. జైంట్ అతుకులు ఉన్న వైర్ వాడరాదు. ఎంసిబిని తప్పనిసరిగా వాడాలి,మండపాల్లో విద్యుత్ సంబంధిత పనులు చేసేటప్పుడు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించలి. విద్యుత్ వైర్లు, పోల్స్ ఇతర ప్రమాదకర విద్యుత్ పరికరాల నుండి పిల్లల్ని దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. వైరింగ్ లో ఎక్కడైనా లీకేజ్ ఉంటే, వర్షాలు కురిసినప్పుడు తేమతో షాక్ కొట్టే అవకాశం ఉంటుంది,కనుక మండప నిర్వాహకులు ప్రతి రోజు తప్పనిసరిగా వైరింగ్ ను క్షుణ్ణంగా పరిశీలించాలి. తగు జాగ్రత్తలు పాటిస్తూ పండుగను సుఖ సంతోషాలతో సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు.

# ఈరాష్ట్రంలో కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం

తొర్రూరు, సెప్టెంబర్ 8 ( ప్రజా జ్యోతి ) : ఈ రాష్ట్రంలో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. ఆదివారం గుర్తూరు గ్రామంలో గ్రామ కార్యదర్శి గుద్దేటి సాయిమల్లు అధ్యక్షతన పెరుమాండ్ల పిచ్చమ్మ వర్ధంతి సభ జరిగింది ఈ సభకు ముఖ్యఅతిథిగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ, జీవితకాలం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో బ్రతికిన అమర జీవీ కామ్రేడ్ పెరుమాళ్ళ జగన్నాదంజీవిత బాగస్వామి కామ్రేడ్ పెరుమాళ్ళ పిచ్చమ్మ మరణం ఉద్యమానికి వారు అన్నారు. ఆనాడు మానుకోట ప్రాంతంలో భూస్వామ్య గుండాలు సాగించిన దౌర్జన్యాలకు వెతిరేకం గా ప్రజల పక్షాన పోరాడిన కమ్యూనిస్ట్ యోధుడు కామ్రేడ్ జగన్నాధం సాగించిన పోరాటలను ఓరవలేని భూస్వాములు అతివాద గ కాంగ్రెస్ , నక్సలైట్ గుండాలు అతి కిరాతకంగా హత్య చేయడం జరిగింది. జగన్నాధంకు అండగా నిలిచినా కామ్రేడ్ పిచ్చమ్మ నేటికీ ఎర్రజెండా ముద్దు బిడ్డగా నిలిచారు. నేటి ప్రభుత్వాలు ప్రజల బాగోగులు చూడకుండా వాళ్ళ బలహీనతలను ఆసరా చేసుకుని పరిపాలన కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం గత 75 సంవత్సరాలగా పాలించిన పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని వారు ఈ సందర్భంగా ఎప్పటికైనా పేద బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టులే అధికారంలో ఉండాలని, అలా ఉండనంత కాలం గూర్చివ భూస్వామి పార్టీలు ప్రజలను పట్టి పీడిచుకొని సొమ్ము చేసుకోవాలని




చూస్తారని అన్నారు రాష్ట్రంలో గాని దేశంలో గాని సత్యం నయం కమ్యూనిస్టులే అని, ప్రజల మధ్యల అసమానతలు ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉన్నారని, కమ్యూనిజమే అజేయమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాఖుబ్, సోమిరెడ్డి మార్క, సాంబయ్య, ఉమ్మగాని యాకయ , జగన్నాథం గారి శిష్యులు రాంనర్సయ్య, గుద్దేటి మల్లయ్య, మాజీ ఎంపీటీసీ పెరమాల గుట్టయ్య సిపిఎం నెల్లికుదురు మండల నాయకులు ఇసంపల్లి సైదులు,మార్క సుధాకర్, సోమయ్య, చామకూరి ఐలయ్య, దొమ్మటి సోమయ్య, బొల్లం మమత, వారి కుటుంబ సభ్యులు పెరమండ్ల మధుబాబు , తిలక్ బాబు, లెనిన్ బాబు, పుష్పలత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో ప్రశాంతంగా జరుపుకోవాలి వినాయక చవితి వేడుకలు సీఐ.ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి

రఘునాథపల్లి, సెప్టెంబర్ 8 ( ప్రజా జ్యోతి ) : వినాయక చవితి నవరాత్రులతో సందర్భంగా తొలి రోజు రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వాడల్లో మహా గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు. ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకొంది. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు తమ తమ గల్లీలో వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. లయన్స్ క్లబ్. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా జనగామ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి నేపథ్యంలో రఘునాథపల్లి మండలంలోని వివిధ వినాయకులను పరిశీలించి పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఎక్కడ కూడా ఇలాంటి గొడవలు ఘర్షణలకు పాల్పడవద్దని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ యాదవ్.ప్రముఖ వ్యాపారవేత్త కూరెల్ల పెద్ద ఉపేందర్ గుప్తా.



లయన్స్ క్లబ్ అధ్యక్షులు కందుల అనిల్ కుమార్,బ్యాంక్ స్టేట్ లో మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ (మణికంఠ), మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,కోళ్ల సాయికుమార్ గౌడ్, సనాదుల అశోక్, కొన్నె నికేష్ , తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎం.ఆర్ వెంచర్లో ఘనంగా ప్రారంభమైన గణపతి నవరాత్రి ఉత్సవాలు.

### పాల్గొన్న కమిటీ సభ్యులు



భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 7.: భూపాలపల్లి మున్సిపల్ పరిధి లోని జి.ఎం.ఆర్ వెంచర్లో శనివారం రోజున గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెం చర్ లోని కుటుంబ సభ్యులందరూ పాల్గొని, గణనాథున్ని విఘ్నాలు తొల గించాలని, అందరూ ఆయురారోగ్యంతో ఉండాలని పూజించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత గ్యాదంగి తిరుపతి సమంత దంపతు లతో పాటు కమిటీ సభ్యులు సంపత్ రెడ్డి, లక్ష్మణరావు ,కుమార్ యాద వ్, తిరుపతి కుమార్,రెడ్డి ఓదెలు, బల్ల మహేందర్, నాగరాజ్ సార్, రవి ,ప్రభాకర్ వేములవాడ రమేష్ , పురుషోత్తం, సదానందం, విజయ్ ,బాబురావు,రామ్ చందర్ గౌడ్ మరియు అధిక సంఖ్య లోమ హిళ భక్తులు పాల్గొన్నారు.

# వరద నుంచి బయటపడ్డ ద్విచక్ర వాహనదారుడు



ఇనుగుర్తి సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి):మం డలం లోని చిన్న నాగారం గ్రామంలో శనివారం సాయంత్రం భారీగా కురిసిన వర్షానికి రోడ్డుపై వరదనీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మండలం లోని పాత తండాకు చెందిన ఇస్లావత్ మోహన్ ద్విచక్ర వాహనంతో ప్రవాహంలో కొట్టుకపోగా మధ్యలో చెట్టును పట్టుకొని సురక్షితంగా బయటకి వచ్చాడు.విషయం తెలుసుకున్న నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో ద్విచక్ర వాహనాన్ని బయటకి తీశారు.వరద ఉధృతంగా ప్రవహించడం వల్ల నెల్లికుదురు కేసముద్రం మధ్య శనివారం రాత్రి రాకపోకలు లేకపోవడంతో వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోయాయి

# ఎరుకలి సంఘానికి కమ్యూనిటీ భవనం మంజూరు చేస్తా,

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

శాయంపేట సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి : ఇందిరాగాంధీ హయాంలో 1976లో ఎరుకల కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చారని, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఎరుకల కులస్తులను గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట గ్రామానికి చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కూతాటి ప్రభాకర్ తన తల్లిదండ్రులు సాయమ్మ - ఎల్లయ్య స్మారకార్థం ఎంపిడిఓ కార్యాలయం ముందు ఏకలవ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏకలవ్యుడు ఉద్యమకారుడని, నిజాయితీపరడని, పేదల కోసం పోరాడిన గొప్ప మహానీయుడని కొనియాడారు. రామానుజాపూరులో కాకతీయులు నిర్మించిన నాంచారమ్మ గుడికి వెళ్లడానికి సరైన రోడ్డు లేదని, మంత్రి సీతక్క సహకారంతో గుడికి వెళ్లడానికి బీటీ రోడ్డు, గుడి నిర్మాణం



చేపడతానని హామీ ఇచ్చారు. ప్రభాకర్ ను ఆదర్శంగా తీసుకొని సంపూర్ణ ప్రజా సేవకు ఎరుకలి కులస్తులు సహకారం అందించాలని కోరారు. శాయంపేట ఎరుకల సంఘానికి కమ్యూనిటీ భవనం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభాకర్ దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

# నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



ఇనుగుర్తి సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో భారీ వర్షాలతో అత్యధిక వర్షపాతం నమోదై వాగులు,వంకలు మరియు చెరువులు ఉప్పొంగి వరదలు సంభవించి భారీగా పంట పొలాలు నష్టపోయాయి.ఆదివారం రోజున నష్టపోయిన పంట క్షేత్రాలను మహబూ ఇబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచారకులు అజ్మీర శ్రీనివాస్ రావు,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి వెంకన్న,ఇనుగుర్తి మండల వ్యవసాయ అధికారి మహేందర్ తో కలిసిమండలంలోని చిన్న ముప్పారం గ్రామంలోని పంట క్షేత్రాలను పరిశీలించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలో అధిక వర్షాలతో ఉప్పొంగిన చెరువులు మరియు వాగుల పరివాహ ప్రాంతాలలో కొట్టుకపోయిన వరి పంట



మరియు ఇసుక మేటల వల్ల నేల కోత గురైన వరి,పత్తి పంటలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సర్వే చేస్తున్నారని ఇప్పటికే దాదాపు 200 ఎకరాలకు పైగా నష్టపోయిన పంట పొలాలను సర్వే చేశామని,కావున ఆయా గ్రామాలలో నష్టపోయిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులచే సర్వే చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా వర్షాలు కురుస్తున్న సందర్భంలో వివిధ పంటలకు తీసుకోవలసిన జాగ్రత్తల మీద పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.పత్తి మరియు మొక్కజొన్న పంటలలో నీటి నిల్వ లేకుండా మురుగునీటి కాలువల ద్వారా వాటిని తొలగించాలని సూచించారు. పత్తి మరియు ఇతర పంటలలో వేరు కుళ్ళు సోకినట్లయితే కాపర్ ఆక్సిక్ ని ఒక లీటర్ నీటికి 2.5 గ్రాములు కలిపి మొదలు తడిచే విధంగా పోయాలని కోరారు

# గుడుంబా తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

### - 256 లీటర్ల గుడుంబా పట్టివేత



వాజేడు, ప్రజాజ్యోతి: గుడుంబా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన శనివారం వాజేడు మండలంలో చోటు చేసుకుంది. ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.... పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల కృష్ణాపురం గ్రామంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ లపై పోలీసు వారిని చూసి పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకొని వారిని విచారించగా మండప వినయ్ కృష్ణపురం గ్రామానికి చెందిన వ్యక్తి దగ్గర 10 ప్లాస్టిక్ కవర్లలో 160 లీటర్ల గుడుంబా ఉండగా, ఇంకొక వ్యక్తి చెరుకూరు గ్రామానికి చెందిన యాలం కోటేష్ దగ్గర ఆరు ప్లాస్టిక్ కవర్లలో 96 లీటర్ల గుడుంబా ఉండగా ఇద్దరి దగ్గర మొత్తం కలిపి 256 లీటర్ల గుడుంబాని పట్టుకున్నారు. పక్క రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లోని తాళ్ల గూడెం గ్రామం నుండి తీసుకొని వస్తున్నారని తెలిపారు. వాటి విలువ మొత్తం 1,02,400 రూపాయల గుడుంబా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై, బైక్ లపై కేసు నమోదు చేశామని తెలిపారు. ప్రభుత్వ నిషేధిత గుడుంబా తెచ్చిన, ఎవరైనా అమ్మిన, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# మర్రిమాకు వాగులో మహిళ మృతదేహం లభ్యం





### - పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ దర్యాప్తు

వాజేడు, ప్రజాజ్యోతి: ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు గ్రామ సమీపంలో మర్రిమాకు వాగులో నీటిపై తేలియాడే గుర్తుతెలియని మహిళ మృతదేహంను ఆదివారం సాయంత్రం కనుగొన్నారు. ఈ విషయాన్ని పేరూరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని వాగు నుండి వెలికి తీశారు. మృతి చెందిన మహిళకు సుమారు 60 సంవత్సరాలు పైబడి ఉంటాయని అంచనా..ఇటీవల గోదావరి వరదలు, భారీ వర్షాల కారణంగా వృద్ధురాలు ప్రమాదవశాత్తు ప్రవాహంలో పడిపోయి ఉంటుందని భావిస్తున్నారు. ఈ విషయంపై పేరూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి.కృష్ణ ప్రసాద్ ను ఆదివారం సాయంత్రం మీడియా ప్రతినిధులు వివరణ కోరగా మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నామని, దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన సందర్భంగా ఖమ్మం వరద బాధితులకు ఆహారం పంపిణీ చేసిన ఎమ్మెల్యే అభిమానులు..



గార్ల, సెప్టెంబరు 08(ప్రజా జ్యోతి) : ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదిన సందర్భంగా గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని పంపింగ్ వెల్ ఏరియాలో ఉన్న పెద్దమ్మతల్లి ఏరియా, బొక్కల గడ్డ, ప్రకాష్ నగర్, ఏరియాలలో ఉన్న సుమారు 250 మందికిపైగా బిర్యానీ, పాకెట్లు వాటర్ బాటిల్స్, పండ్లు వరద బాధితులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ పాషా ఇల్లందు నియోజకవర్గ నాయకులు భూక్యా బాబులాల్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు పారా శ్రీశైలం, పసుపులేటి నాగార్జున,పిల్లలమర్రి వీరస్వామి, అందానాల రాజీవ్, రాము, రిత్విక్, రమేష్ ,నవీన్ కృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు..


## అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు పుట్ట బత్తిని సైదులు మృతి...



### నివాళులు అర్పించిన సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్..

గార్ల,సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి) :గార్ల మండల కేంద్రంలోని కొలిమికొట్టం బజార్ నివాసి ప్రభుత్వ ఉపాధ్యాయుడు పుట్ట బత్తిని సైదులు (57), అనారోగ్యంతో మృతి చెందారు, కీర్తిశేషులు సైదులు సతీమణి విజయ గార్ల విశ్వశాంతి పాఠశాలలో అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు కొన్ని నెలలుగా సైదులు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ శనివారం రాత్రి మృతిచెం దినట్లు కుటుంబ సభ్యులు, బంధువులు స్నేహితులు తెలిపారు గార్ల సొసైటీ చైర్మన్ విశ్వశాంతి స్కూల్, కరస్పాండెంట్స్వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, గార్ల మండలం ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం సైదులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని కోరారుసైదులుకు ఒక కుమారుడు శివ,కుమార్తె లక్ష్మి ప్రియా ఉన్నారు..

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం




వర్ధన్నపేట సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ పీసీసీ కొత్త ఛీఫ్ గా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను నియమించారు. ప్రస్తు తం తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ మూడేళ్ల పాటు టిపీసీసీ పదవిలో కొనసా గను న్నారు. ఎన్ ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ ను ంచి పీసీసీ చీఫ్ గా ఎదిగిన మహేశ్ కుమార్ గౌడ్ కు వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు, కుల్ల యాకాం తం, శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాబోయే రోజుల్లో జరగనున్న సార్వత్రిక, ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతుందని ఆయన అన్నారు.

# వాడవాడనా కొలువుదీరిన గణనాథుడు



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :గణపతి నవరాత్రులను పురస్కరించుకుని వరంగల్ నగరంలో వినాయక చవితి వేడుకలను శనివారం ఘనంగా ప్రారంభించారు. మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలు చేసి మండపంలో ఉత్సవ కమిటీల సభ్యులు గణనాథుడిని ప్రతిష్టించారు. పలు మండపాలలో భక్తులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు గణనా థుడకి పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఏ వాడలో చూసిన గణనాథుడి మండపాలతో కళకళలాడుతున్నాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా గణపతి ప్రతిష్టాపన ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. వరంగల్ లో వాడవాడలా ఏర్పాటుచేసిన మండపాల్లో వివిధ ప్రత్యేక ఆకృతుల్లో ఉన్న గణనాథుడి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ప్రధాన సెంటర్‌లు అయిన బట్టల బజార్, పిన్నావారి వీధి, స్టేషన్ రోడ్డు, విశ్వకర్మ వీధి, రంగశాయిపేట, కరీమాబాద్, శివనగర్, ఖిల వరంగల్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీ విగ్రహాలు ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తున్నాయి. ఈ విగ్రహాలను దర్శించుకొని పూజలు నిర్వహించేందుకు భక్తులు భారీ సంఖ్యలో వస్తున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన మండపాల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. మొదటి రోజు పూజా కార్యక్రమాలలో వరంగల్ నగరానికి చెందిన ప్రముఖులు, రాజకీయ నాయకులు పలువురు గణపతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.





# పండుగలు ప్రకృతితో ముడి పడి ఉంటాయి

### - జనసేవ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బొడ్డుపల్లి యాకంబరం




వరంగల్ సిటీ, సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరిం చుకొని జనసేన రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం హంటర్ రోడ్ లో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. షణ్ముఖ ఎంటర్ ప్రైజెస్ సహకారంతో గత నాలుగు ఏళ్లుగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు జనసేవ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బొడ్డుపల్లి యాకాంబరం తెలిపారు. మన పండుగలన్ని ప్రకృతితో ముడి పడి ఉన్నాయని అందుకే వేడుకలు సహజ సిద్ధంగా నిర్వహించుకోవాలని అన్నారు. షణ్ముఖ ఎంటర్ ప్రైజెస్ సీఈఓ, డైరెక్టర్ లు వంగపల్లి వినయ్ సరిత లు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు నగరంలో నీటి కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని తగ్గించడం కొరకు జనసేవ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్థులవ్వాలని అన్నారు. జనసేవ రూరల్ డెవలెప్మెంట్ సొసైటీ కన్వీనర్ రావుల నరేష్ మాట్లాడుతూ ప్రతీ పండుగలో ఒక విశిష్టత ఉందన్నారు. పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలుపుతాయని అందుకే పండుగ వేడుకలను సాంప్రదాయ బద్దంగా చేసుకోవాలని తెలిపారు. రసాయనాలు నీటి కాలుష్యాన్ని కలుగజేస్త్తాయని చెరువులు, కుంటలను కాలుష్యానికి గురి కాకుండా మట్టి వినాయకులనే ప్రతిష్టించుకోవాల్లన్నారు. అనంతరం 1000 మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు, జనసేవ రూరల్ డెవలపమెంట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గణపతికి లక్ష పతి జంజం



నెక్కొండ సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి): గణపతి నవరాత్రులను, పురస్కరించుకొని వినాయక చవితి రోజున ఆది గణపతికి లక్ష పతి జంజంను దేసు లక్ష్మణ్, శోభారాణి, దంపతులు ఇరువురు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పనికర పెద్దమ్మగడ్డ పంచముఖ గణపతికి సమర్పిం చారు. దంపతులు ఇరువురు మాట్లాడుచు ప్రతి సంవత్సరం లక్ష పతి జంజం ఏదో ఒక గ్రామంలో వినాయకుడికి సమర్పించడం ఆనవాయి తని అందులో భాగంగానే, ఈ సంవత్సరం ఇక్కడ సమర్పించడం జరిగిందని, ఈ జంజం తయారు చేయడానికి సుమారు మూడు నెలలు పడుతుంది, ఆ వినాయకుడి మీద భారం వేసి ఎంతో భక్తిశ్రద్ధలతో దీన్ని తయారు చేస్తారు. భద్రాద్రి సీతారామ చంద్రుడి కళ్యాణానికి గోటి తలంబ్రాలు ఎలా తయారు చేస్తారో ,అలాగే ఈ లక్ష పతి జంజాన్ని ఎంతో నియమని నిష్ఠలతో తయారు చేస్తారు.మా కుటుంబంతో పాటు ప్రజలందరినీ వినాయకుడు చల్లగా చూడాలని, సర్వేజనా సుఖినో భవంతు అని వారు ఇరువురు, దంపతులు లంబోదరుడీని వేడుకున్నారు.

# మేము చేసింది చెప్పుకోలేకపోయాం...

**- కాంగ్రెస్ వాళ్ళు చేయంది కుడా చెప్పుకుంటున్నారు**
**- కాళోజీ కళాక్షేత్రం బిఆర్ఎస్ హాయంలోనే 90 శాతం పూర్తి**
**- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హన్మకొండ, సెప్టెంబర్8(ప్రజా జ్యోతి):తము చేసిన పనులను చెప్పుకోలేక పోయమని కాంగ్రెస్ ప్రభుత్వం చేయని పనులను చేసినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు అని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం హన్మకొండ బాలసముద్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేస్తున్న ప్రారంభోత్సవాలు, ఉద్యోగ నియామకాలు అన్నీ కెసిఆర్ ఇచ్చినవే ఫోటోలకు ఫోజులు మాత్రం కాంగ్రెస్ ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు ఇస్తున్నారు అని ఎద్దేవా చేశారు. అవగాహన లేని, కాళోజీ గురించి తెలవని, కాళోజీ మిత్ర మండలి తో సంబంధం లేని అడ్డి మారి గుడ్డి దెబ్బలో గెలిచిన ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే ఏమేమో మాట్లాడుతున్నాడు అన్నారు. కాళోజీ కళాక్షేత్రం బీజం నాటింది బీఆర్ఎస్ పార్టీనే నాడు కాళోజీ మిత్ర మండలి నవీన్ , విద్యార్థి , అశోక్ ,రామ శాస్త్రి లాంటి కవులు కాళోజి స్మారక కేంద్రం కావాలని అడిగారు అన్నారు.ఆనాడు కెప్టెన్ లక్ష్మి కాంతారావు స్కూల్ ఆడిటోరియంలో కాళోజీ జయంతి ఉత్సవాలు చేస్తుంటే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంకి వరంగల్ డీ ఐ జీ బిల్డింగ్ ఎదురుగా గల 300 గజాల ప్రభుత్వ స్థలం ఇవ్వాలని కోరాము.తను వారితో కలిసి నాటి మున్సిపల్ కమిషనర్ , కలెక్టర్ , మంత్రి , ముఖ్యమంత్రి ల చుట్టూ కాళ్ళ చెప్పులు అరిగేలా తిరిగాం అన్నారు. నాడు పాలకులు చూద్దాం, చేద్దాం అన్నారే తప్ప స్థలం ఇవ్వలేదు ఈ విషయంలో నాడు 2012లో కెసిఆర్ ని కలవడం జరిగింది అన్నారు.తెలంగాణా ఏర్పడగానే రవీంద్ర భారతిని తలదన్నేల 300 గజాల్లో కాదు 3000 గజాల్లో కాళోజీ కళాక్షేత్రం నిర్మిద్దాం అని కెసిఆర్ అన్నారు.అన్నట్టుగానే కాళోజీ కళాక్షేత్రం పెద్ద స్థాయిలో, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించడం జరిగింది. కాలోజీ కళాక్షేత్రం నిర్మాణంలో కాళోజి ఫౌండేషన్ సభ్యుల సలహాలు, కవులు, కళాకారుల సూచనలు తీసుకోవడం జరిగింది. నిర్మాణం పూర్తి చేయడంలో కొంత ఆలస్యం జరిగినా 90 శాతం పనులు బీఆర్ఎస్ హయంలోనే పూర్తి చేశామన్నారు. నిర్మాణ బాధ్యతలు సంస్థలు మారడం వల్ల, కరోనా వల్ల, ఎలక్షన్ కోడ్ వల్ల నిర్మాణం ఆలస్యమైన మాట వాస్తవం అని అన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ చర్యలను ఓపికతో సహనంతో భరిస్తున్నామని అన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో కేసులు, అరెస్టులకు భయపడలేదని అన్నారు.అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉండి ప్రజల తరఫున కొట్లాడుతాం ప్రశ్నిస్తామని తెలిపారు.కాళోజీ కళాక్షేత్రాన్ని కవులకు కళాకారులకు అందుబాటులో ఉంచాలని, వారికి ప్రత్యేక గదులను కేటాయించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పోలీసులను అడ్డుపెట్టుకొని నడుపుతోందని విమర్శించారు కాంగ్రెస్ పాలన ఎలా సాగుతోంది అంటే తను వేసిన శిలాఫలకాలని పగలగొట్టి కొత్త శిలాఫలకాలు వేస్తూ ఫోటోలకు ఫోజులు కొడుతూ ఫోటోలు దిగుతున్నారు అన్నారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతు వరంగల్ పబ్లిక్ స్కూల్ లో ఆనాడు కాళోజీ జయంతి ఉత్సవాలు చేసి 300 గజాల స్థలం ఇవ్వమని నాటి ప్రభుత్వం ని కోరాము కానీ ఇవ్వలేదు. నేటి కాళోజీ కళాక్షేత్రం నిర్మాణం కరోనా వల్ల కొంత ఆలస్యం అయ్యింది.ప్రస్తుత ప్రభుత్వం ఇక్కడి స్థానిక నాయకులు రాజకీయాలు చేయకుండా కవులను , కళాకారులను గుర్తించాలి. నయీమ్ నగర్ బ్రిడ్జిని కాళోజి కళాక్షేత్రం ని వెంటనే ప్రారంభించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , మాజీ కుడా చైర్మన్ యాదవ రెడ్డి , రాష్ట్ర రైతు రుణ విమోచన సమితి మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు నాయిమోద్దీన్, రమేష్, సంపత్ రెడ్డి, రవీందర్ రావు, శరత్, వీరు, రాజ్ గోపాల్, మహేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ లో భారీ చేరికలు

## స్థానిక ఎన్నికలే ప్రధాన లక్ష్యం



నెక్కొండ సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి):నెక్కొండ మహేశ్వర గార్డెన్ లో బిజెపి మండల అధ్యక్షులు నాయిని అశోక్ అధ్యక్షతలో సూరిపెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ శల్వాది యశోద ఎల్లయ్య,శల్వాది కొమురయ్య ,పబ్బతి ప్రవీణ్, మంజుల ఉప్పు స్వామి, పిట్టల సురేష్ ,సొల్లేటి వెంకన్న ,గొలుసుల నరసయ్య,కోలా మహేష్ ,గోవింద్ కట్టయ్య,ఎన్నం నిఖిల్,విజయ్ కుమార్, యశ్వంత్, తదితరులు బిజెపి పార్టీలో చేరడం జరిగింది, చేరిన వారికి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా" గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగం సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్ , కనపర్తి సతీష్ రావు,పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు లక్ష్మీ నారాయణ ,మోహన్ రెడ్డి, శ్రీరంగం శ్రీనివాస్, దామరచర్ల రామారావు, శ్రీరాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట ప్రదర్శన ను జయప్రదం చేయాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న**



పాలకుర్తి సెప్టెంబర్ 08( ప్రజా జ్యోతి ): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులను తెలపడానికి సెప్టెంబర్ 10 న చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ప్రజా నాట్య మండలి రాష్ట్ర కమిటీ నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని .సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న. మండల కార్యదర్శి మాచర్ల సారయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ నైజాం దేశముకు దొరల జమీందారుల పెత్తందారు లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ పోరాటానికి 76 సంవత్సరాలు గడిచాయని తెలిపారు. దొరలు భూస్వాములు ఇస్సునూరు రాపాక రామ చంద్రారెడ్డి కుమారుడు బాబు దొర ప్రజలను అనేక రకాలుగా చిత్రహింసలకు గురిచేశారని వారికి వ్యతిరేకంగా ఖబర్దార్ నైజాం అంటూ దున్నే వాడికి భూమి అని గర్జించిన తెలంగాణ సాయిధ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిందన్నారు. ఈ చరిత్రను కొందరు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఈ పోరాటానికి సంబంధం లేని వారు మేమే పోరాటం చేశామని చెప్పి కులం. మతం రంగు పూసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు...



గార్ల,సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి): ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య 63వ జన్మదిన వేడుకలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గార్ల ప్రభుత్వ హాస్పిటల్లో, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు, పండ్లు, పాలు, బ్రెడ్ ప్యాకెట్లు, పంపిణీ చేశారు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మండా రాము గౌడ్, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, జిల్లా ఎస్సి సెల్ కన్వీనర్ బవనపల్లి సుందర్, సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ నాయుడు, యాకూబ్ పాషా, భుక్య రామ్ సింగ్, బాబూలాల్, గులగట్టు లెనిన్, పిల్లలమర్రి వీరస్వామి, మన్నెపల్లి వెంకయ్య, కోల కుమార్ గౌడ్, పళ్ళ నరసయ్య, బానోత్ సురేష్, ఎండి మోహిన్, మండా శ్రీను, కత్తుల ప్రశాంత్, ఎండి ఫరీద్, కామునిరెడ్డి, మేడిపల్లి నాగరాజు, పురుషోత్తం, మొగిలి వెంకన్న, బాదం సురేందర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# క్రిమీసంహారక మందు తాగి ఓ వ్యక్తి మృతి



కేసముద్రం ,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):మండలంలోని ఇంటికన్నె గ్రామ పంచాయతీ శివారులోని ముత్యాలమ్మ తండాకు చెందిన భూక్య శ్రీను (37) అనే రైతు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. ఆదివారం ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. ముత్యాలమ్మ తండాకు చెందిన మృతుడు శ్రీను నిత్యం మద్యం సేవిస్తుంటాడని,మద్యం మత్తులో ఉన్న శ్రీను శనివారం క్రిమిసంహారక మందు త్రాగాడని తెలిపారు.చికిత్స కోసం మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

# బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



పాలకుర్తి సెప్టెంబర్ 08( ప్రజా జ్యోతి ) : మండలంలోని వావిలాల గ్రామ రోడ్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన నసీమా కుటుంబాన్ని వారి కుమారుడు మమ్మద్ యాకూబ్ పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు పరామర్శించి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం శుక్రవారం అందించారు. వారిలో గజ్జి సంతోష్ కుమార్, లకావత్ మురహరి, గోనె దేవేందర్,జీడి నరేందర్,వంగ రవికుమార్, మహమ్మద్ అజీమ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులు



నెక్కొండ సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి) : నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన షేక్ అజ్మత్ ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగించేవాడు. కాగా ఇటీవల కాలంలో అతి భారీ వర్షాల కారణంగా వరదల్లో గల్లంతేనా షేక్ అజ్మత్ మరణించిన విషయం అందరికీ తెలిసిందే. అందుకు సానుభూతిగా ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి 14000రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అజ్మత్ లేని లోటు తీరనిది మాతో సన్నిహితంగా ఆయన ఉన్న తీరు మరవలేని అని వారి కుటుంబానికి ట్రాక్టర్ యూనియన్ తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని యూనియన్ సభ్యులు భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండ్రపల్లి ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యం వద్దు అండగా ఉన్నాం.. నూకల నరేష్ రెడ్డి



### . వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ:

సీరోల్ సెప్టెంబర్ 8( ప్రజా జ్యోతి)....మహబూబాద్ జిల్లా సిరోలు మండల కేంద్రంలోని మోదుగడ్డ, దుబ్బగడ్డ ఆకీరు ఉగ్రరూపం దాల్చి సృష్టించిన బీభత్సం అన్నదాత గుండె కోతగా మాటలకు సరి పోవని కోట్లలో నష్టం జరిగిందని ప్రకృతి విలయతాండవం చేసి 20 0 కుటుంబాలనురోడ్డున పడేలా చేసిందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకు లు నూకల నరేష్ రెడ్డి తెలిపారు.డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామ చంద్రనాయక్ ఆదేశాల మేరకు మోదుగడ్డ దుబ్బగడ్డ తండ గ్రామా ల్లో బియ్యం నిత్యవసర సరుకులు బట్టలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మోదుగడ్డ దుబ్బగడ్డ తండాల్లో ఎవరు అధైర్య పడకుండా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు తోడు గా ఉంటుందని వారు చెప్పారు.గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రకృ తి ప్రకోపం చూపించిందని, ఈ విపత్తులో నష్టపోయిన చివరి వ్యక్తినీ తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు, పంటనష్టం పూర్తిగా అంచనావేసి బాధితులకు ఆర్థికసాయం అంది స్తామన్నారు.ఈ కార్యక్రమంలో, మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు డాక్ట ర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, ఆంగోత్ రాంలాల్, కాలం రవీందర్ రెడ్డి, శేషయ్య, గంధసిరి అంబరీష, తాళ్లూరి హనుమ, బానోతు రాము, కాసం శేఖర్, అంగోత్ సురేష్, తదితరులు పాల్గొన్నారు

# జనంమెచ్చిన నేత చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు...

### -పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన యువజన నాయకులు



సంగెం/గీసుగోండ(ప్రజాజ్యోతి): పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు గీసుగొండలోని పిడీఆర్ గార్డెన్స్ లో మండల బిఆర్ ఎస్ నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొనగా మండలం నుండి వేలాదిగా తరలి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు చల్లా ధర్మారెడ్డిని కలిసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ చేశారు.గ్రామాల వారీగా కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

16వ డివిజన్ ధర్మారంలో ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు:పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి జన్మదినాన్ని పురష్కరించుకొని కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలొ స్థానిక కార్పొరేటర్ సుంకరి శివ-మనీషా ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ఓ.రాజు ఎం.డి మహిముద్దీన్,కోడూరు రాము,వెన్ను యాకయ్య,గన్నారపు అశోక్,కోడూరు ప్రవీణ్,తదితరులు ఉన్నారు





సంగెం మండలం:జననేత పరకాల మాజీ ఎమ్మెల్యే టెక్స్ టైల్ పార్క్ రూపకర్త చల్లా ధర్మారెడ్డి జన్మధిన వేడుకలు అంబేద్కర్ సెంటర్లో డీ.జే. మోతలతో డప్పు వాయిద్యాలతొ అంగరంగా వైభవంగా జరుపుకు న్నారు. అనంతరం బాణాసంచా పేల్చి,కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యువత యార బాలకృష్ణ,జున్న రాజు యాదవ్,పెండ్లి పురుషోత్తం రెడ్డి,న్యాల అశోక్ యాదవ్,పోడేటి ప్రశాంత్,మునుకుంట్ల చంద్రశేఖర్,శరత్ బాబు,బొమ్మల శంకర్,సుమన్,అఖిల్ యాదవ్, వెంకటేష్,సాయి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# " హలో ముదిరాజ్ చలో వరంగల్ "



హనుమకొండ,కమలాపూర్ సెప్టెంబర్ 08( ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ హనుమకొండ జిల్లా అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామి ముదిరాజ్ గారి పిలుపుమేరకు కమలాపూర్ మండల ముదిరాజ్ బంధువులు జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి హాజరు కావడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆశీస్సులతో, జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్ ముదిరాజ్ అధ్యక్షతన చేపట్టినటువం టి "హలో ముదిరాజ్ చలో వరంగల్" జిల్లా ముఖ్య నాయకుల కార్యక్రమానికి శారదా ఫంక్షన్ హాల్ హనుమకొండ లో అశేష ముది రాజ్ బంధుమిత్రుల సమక్షంలో నిర్వహించడం జరిగిందని. జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముదిరాజుల హక్కుల సాధనకై జాతిని ఐక్యం చేద్దాం, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజ్ రాజకీయ పునాది వేద్దాం, ముదిరాజ్ రాజ్యాధికారం సాధిద్దాం, ముదిరాజ్ హక్కులకై పోరాడుదాం, ముదిరాజ్ జాతిని బిసి- డి నుండి బీసీ-ఏలోకి మార్చుకుందాం.అనే అంశాలపై మా ముదిరాజ్ బంధుమిత్రులతో చర్చించడం జరిగిందని. భవిష్యత్ తరాల పిల్లల బ్రతుకులకు బంగారు బాట వేద్దాం, బానిస బ్రతుకులను అంతం చేద్దాం అనే నినాదంతో బాధ్యతగా యువత ముందుకు రావాలని, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని, కాసాని వీరేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్ ముదిరాజ్, మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన ముదిరాజ్ మహిళలు, ముదిరాజ్ అన్న తమ్ముళ్లు ఇట్టి సమావేశాన్ని విజయవంతం చేసినందుకు హనుమకొండ జిల్లా అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామి ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి హాజరైనటువంటి కొండ మొగిలి, మౌటం రమేష్ బాబు, వెంగళ శ్రీనివాస్, బుర్రి రాజేందర్, మౌటం బాలాజీ, మౌటం జయశంకర్,పిట్టల రవి, గంధసిరి రాజేష్, మౌటం వినోద్, గంధసిరి అనిల్, మౌటం మురళీకృష్ణ, జంగిలి అశోక్, బండి లక్ష్మీనారాయణ,మౌటం రమేష్, బెల్లంపల్లి కుమారస్వామి, పిట్టల లింగమూర్తి, పిట్టల సతీష్, మౌటం అశోక్, మౌటం మైసమ్మ, బిక్షపతి,మౌటం రాజు,మౌటం నంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్తనాదాలు 200 కుటుంబాల గోస నీకు కానరాలేదా సీఎం రేవంత్ రెడ్డి:

## మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నదాతకి... గుండె కోత కోట్లలో పంట భారీ నష్టం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



డోర్నకల్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి : మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ మండలం ములకలపల్లి వద్ద ఆకేరు వాగు ఉగ్రరూపం దాల్చి సృష్టించిన బీభత్సం అంత ఇంత కాదు, ఆకేరు పరివాహక ప్రాంతంలో 600 ఎకరాలు ధ్వంసమైన వరి పొలాలు పత్తి మిరప తోటలు చూస్తే అన్నదాత గుండె కోత మాటలకు ఉండదు అత్యధిక వర్షపాతం నమోదయి రైతులకు అపారమైన నష్టం వాటిల్లి వందల ఎకరాలు నీట మునిగిపోయి రైతుకు తీవ్ర నష్టం కలిగిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. గూగులోత్ మంగి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మేమున్నామంటూ భరోసా కల్పించారు. గత పది రోజులుగా కురిసిన వర్షాలకు తక్షణమే పంట నష్టం ఎకరాకు లక్ష రూపాయలు సహాయం, ఇండ్లు నష్టపోయిన వారికి నూతన ఇల్లు నిర్మించి 25 వేల రూపాయలు తక్షణమే సహాయం అందచేయాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ కవిత మీడియా ద్వారా ప్రభుత్వాన్నీ కోరారు. మానుకోట-ఖమ్మం జాతీయ రహదారి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి ప్రజలకు రవాణా సౌకర్యం కలిగించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డోర్నకల్ వచ్చి పట్టుమని పది కిలోమీటర్ల దూరం లేదు ములకలపల్లి కంటికి కనిపించలేదా రైతుల ఆర్త నాదాలు 200 కుటుంబాల గోస నీకు కాన రాలేదా అంటూ ఆమె ధ్వజమెత్తారు. ఖమ్మం నుంచి మహబూబాద్ వెళ్ళడానికి సరైన రోడ్డు మార్గం లేనందున గత్యంతరం లేని పరిస్థితిలో డోర్నకల్ మీదుగా మహబూబాబాద్ కు వచ్చాడు తప్ప డోర్నకల్ ప్రజల మీద ప్రేమతో కాదని డోర్నకల్ ప్రజల కోసం కానే కాదని దుయ్యబట్టారు. పక్కన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీఎం వరద బాధితుల కోసం రాత్రులు నిద్రాహారాలు మాని ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తుంటే మన సీఎం మాత్రం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ వచ్చి 200 కుటుంబాల బాధితులను పట్టించుకోకుండా వెళ్లాడంటే ఇంతకన్నా దరిద్రం ఉందా అంటూ కాంగ్రెస్ వైఫల్యం చెందిందంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నంజ్యాల మధుసూదన్ రావు, మానుకోట జిల్లా మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, మన్యుపాట్ని, సామినేని సతీష్, చెరెడ్డి బిక్షంరెడ్డి, రాయల వెంకటేశ్వరరావు, కొండపల్లి విజయ పాల్ రెడ్డి, చంటి, యశోదర్, బురగల శరత్, తూల్లూరి లాలయ్య, తోడేటి వెంకటేశ్వర్లు, ఆంగోత్ మోహన్, గూగులోత్ వీరన్న, మాజీ డైరెక్టర్ చిన్న బోయిన ఆంజనేయులు, సామినేని చిన్న బాబురావు, సిరికొండ బాబురావు, కందుల మల్లికార్జున్, సిరికొండ రామచంద్రయ్య, రేపాకుల కృష్ణ, చాగర్లముడి శ్రీనివాస్, నల్ల వెంకన్న, సోషల్ మీడియా చిర్ర వంశీ తదితరులు పాల్గొన్నారు.

# 9 ఏళ్లగా నిలిచిన పనులను 9 నెలల్లో పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది

-మొదటిపేజీ తరువాయి



అభివృద్ధికి ఏ రోజు తను ఆటంకం కాదని గత ప్రభుత్వ హయాంలో కేవలం పేపర్లకే పరిమితం చేసిన బ్రిడ్జ్ పనులను తను శాసనసభ్యుడిగా గెలిచిన వెంటనే ముఖ్యమంత్రి దగ్గర ప్రత్యేక శ్రద్ధతో నిధులను కేటాయించుకొని, పనులకు టెండర్లు పిలిచి నిర్ణీత సమయంలో ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అన్నారు. 15 ఏళ్లుగా మీరు చేసిన అభివృద్ధి ఎంత గడిచిన తొమ్మిదేళ్లలో నేను చేసిన అభివృద్ధి ఎంత అని నియోజకవర్గ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. మేధావిగా ఉద్యమకారుడుగా ప్రతి చోట పేరు చెప్పుకుంటూ కాళోజి నిర్మాణ నిధులకు నీ కమిషన్ కక్కుర్తి బయటడింది. హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి, మంత్రులు,అన్ని శాఖల అధికారుల నేతృత్వంలో సమీక్షా చేసి, కాళోజి కళక్షేత్ర నిర్మాణం పై విజేలెన్స్ ఎంక్వయిరీ వేయడం జరిగింది అని గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్యే గారికి మహానటకిరీటి అవార్డు ప్రధానం చేయాలనీ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా కోరుతానని ఏద్దేవా చేశారు. మీ నాయకుడు కేటీఆర్ కాళోజి ప్రారంబానికి వచ్చి పనులు ఏమి జరగలేదని వెనుతిరిగిన సంఘటన గుర్తుకు లేదా. కవులను, కళాకారులను, ఉద్యమకారులను మోసం చేస్తూ, 15ఏళ్ళు పబ్బం గడిపిన నీచ చరిత్ర నీది, గెలిచినా నాటి నుంచి నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తు వెళ్తున్న తీరు తనది అని అన్నారు. గతంలో మీ నాయకుడిని కలవాలంటే ఎమ్మెల్యే లు సైతం ఏన్నో అవస్థలు, అవమానాలు ఎదుర్కొన్నారు, నేడు ప్రజా ప్రభుత్వ హయాంలో ప్రతి సామాన్యుడికి ముఖ్యమంత్రి అందుబాటులో ఉంటున్నారు. ప్రజల సమస్యలను వింటున్నారు. శిలఫలకాల కోసం ఆరాటం లేదు, ప్రజల అభివృద్దే పెద్ద పేరు అని అభివర్ణించారు. కేవలం మీ అసమర్థ పనితనం బయటపడుతుందని అక్కసుతో ఈ రోజు మీడియా ముఖంగా జారుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి ముఖ్యమంత్రి పర్యటన భారీ వర్షాల నేపథ్యంలో, రేపు కేంద్ర ఆర్థిక శాఖ అధికారుల పర్యటన నేపథ్యంలో వాయిదా వేయడం జరిగిందని, త్వరలో ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపుప్రాంత ప్రజలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలి



### ఉప్పనపల్లి శ్రీనివాస్ మండల కార్యదర్శి....

డోర్నకల్ సెప్టెంబర్08 (ప్రజా జ్యోతి) : భారీ వర్షాల వలన వరద ముంపుకు గురై తీవ్ర నష్టం తో ఇబ్బందులకు గురవతున్న ప్రజలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని సిపిఎం మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్ కోరారు. డోర్నకల మండలం ముల్కలపల్లి,సీరోల్ మండలం మోదుగడ్డ తండా, దుబ్బగడ్డ తండా, గ్రామాలను సిపిఎం బృందం సందర్శించి బాధితులను పరామర్శించినారు. ఈ సందర్బంగా ఉప్పనపల్లి శ్రీనివాస్, శెట్టి వెంకన్న మాట్లాడుతూ మోదుగడ్డ తండా, దుబ్బగడ్డ, ముల్కలపల్లి, గ్రామ ప్రజలు వరదనీటి వలన, నిత్యవసర వస్తువులతో పాటు మేకలు గొర్రెలు పశువులు కొట్టుకపోవడం తో సర్వం కోల్పోయారని, పంటలు ముంపుకు గురి కావడం, ఇసుక మేటలతో నిండిపోవడంతో ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురై, దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, వెంటనే అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి వారిని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పొలాలలో నిండిన మట్టిని, ఇసుకను ప్రభుత్వమే యంత్రాల సహాయంతో తొలగించాలని కోరారు. ప్రజలు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని మీకు ప్రభుత్వం, దాతలు అండగా ఉంటారని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బొబ్బ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొబ్బలక్ష్మి, గండు రవి, నక్క సైదులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సెన్సేషనల్ గ్రూప్ ఆఫ్ కంపెనీ...




### ప్రతి కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ

సిరోలు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)... సీరోల్ మండలంలోని మోదుగడ్డ దుబ్బగడ్డ వరద బాధితులకు సెన్సేషనల్ గ్రూప్ ఆప్ కంపనీ ఎండి తాళ్లూరి సతీష్ కుమార్ అదేశాలతో ఆదివారం నిత్యవసర సరుకులను బిఎం రాజేందర్, నవీన్ అందజేసి మానవత్వం చాటుకున్నారు. పది రోజులుగా భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితులను పరామర్శించి 10 కేజీల బియ్యం, పది రకాల నిత్యవసర సరుకులను 80 మంది బాధితులక అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనివిని ఎరుగని ఈ విధంగా వరదలు రావడం బాధాకరమన్నారు. అనంతరం వారి బాధలను అడిగి తెలుసుకుని చలించిపోయారు. ఈ కార్యక్రమంలో మార్కెటింట్ ఉద్యోగులు రాజు, రాజేష్ మహేందర్, రాజకుమార్ రాజేష్, సురేష్, రవి, రాజు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.